# కర్నూలు । నంద్యాల వార్త

2 అక్టోబర్ , 2024 బుధవారం పేజీలు 4


## ఇది మీకోసం పనిచేసే ప్రభుత్వం : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

**: పండుగలా పెన్షన్ల పంపిణీ**

**నందికొట్కూరుటౌన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** అవ్వా.. బాగున్నావా.. తాతా.. బాగున్నారా.. మీ సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట మేరకు ఒకటో తేదీననే పెన్షన్లకు సంబంధించిన మొత్తాన్ని పంపాడు తీసుకోండంటూ నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గితా _ జయసూర్య తనదైన శైలిలో వృద్ధులు, వికలాంగులను పలకరిస్తూ పెన్షన్లను పంపిణీ చేస్తూ, ఇది మీకోసం పనిచేసే ప్రభుత్వం అంటూ పేర్కొన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు భాగస్తులు కావాలని తెదేపా అధిష్ఠానం ఇచ్చిన ఆదేశాల మేరకు మంగళవారం నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో, మండలంలోని అన్ని గ్రామాల్లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు ఒక పండుగలా నిర్వహించారు. తెల్లవారుజామునుంచే పెన్షనర్ల ఇంటి దగ్గరకు వెళ్లి పెన్షన్ల మొత్తాన్ని అందజేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఇందులో భాగంగా నందికొట్కూరు మండలంలోని 10.బొల్లవరం గ్రామంలో ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఇంటింటికి తిరుగుతూ పెన్షన్లను పంచుతూ పెన్షనర్ల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జయసూర్య మాట్లాడుతూ ఎన్నికల వేళ తమ అధినేత చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం పెంచిన మొత్తంతో కలిపి ప్రతినెల ఒకటో తేదీననే ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడు ప్రజల మధ్యలో ఉండాలని, ప్రజా సంక్షేమంలో నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు ఉండాలనే ఉద్దేశ్యంతోనే ఈ పెన్షన్ల కార్యక్రమంలో పార్టీ అధిష్ఠానం



నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని సూచించిందన్నారు. కేవలం ప్రభుత్వ అధికారులేగాక నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడంతో ఆయా ప్రాంతాల్లో ఉండే సమస్యలు కూడా చర్చకు వచ్చి వాటి పరిష్కారానికి మార్గం చేపే అవకాశం ఉంటుందన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను అధిష్ఠానం గుర్తిస్తుంన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వీరం ప్రసాదరెడ్డి, తెదేపా నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, కాతా రమేష్‌రెడ్డి, మద్దిలేటి, సీఐ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మాట తప్పాడు.. చంద్రబాబు మాట నిలబెట్టుకున్నాడు

**: పించనుల పంపిణీ చరిత్రలో నిలిచిపోతుంది**

**: అబివృద్ధితో పాటు సంక్షేమం కూటమి ప్రభుత్వం లక్ష్యం-మంత్రి ఫరూక్**

**నందా ్యల అక్టోబరు 1,ప్రభాతవార్తప్రతినిది** రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన ఎన్టీఆర్ భరోసా పించనుల పంపిణీ చరిత్రలో నిలిచి పోతుందని గతంలో జగన్ మాటా తప్పాడని చంద్రబాబునాయుడు మాట నిలబెట్టుకున్నాడ ని అబివృద్ధి సంక్షేమం మా ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి యన్‌యండి పరూక్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం ఎన్టీఆర్ భరోసా పించనుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది అందులో బాగగంగ నంద్యాల మున్సిపాల్టిలోని 12వార్డులో ఖలీల్ థియేటరు పక్కన సందులో నాల్గోవ సారి ఇంటి వద్దకే వెళ్లి ఒకటవ తేదిన పించనులను రాష్ట్ర మంత్రి యన్‌యండి ఫరూక్ పంపినీ చేశారు. పించనుదారులతో మంత్రి మాట్లాడుతూ చంద్రన్న ప్రభుత్వం ఎలా ఉంది పించను ఎంతవస్తోంది సమస్యలు ఏవైనా ఉన్నాయాఅని అడిగి తెలుకునున్నారు వైసిపి పానలో రాష్ట్రంలో 40ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని ఇచ్చిన మాటలన్ని తప్పి జగన్ మాట మడమ తిప్పేవాడన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవగనే ఇచ్చిన మాట ప్రకరాము పిన్చను పెంచాడని రాష్ట్రాన్ని అబివృద్ధిలో నడపడము మొదలు పెట్టారని సంక్షేమంతో పాటు అబివృద్ధి చేసి చూపిస్తున్నాడన్నారు.గత ఐదు సంవత్సరాలల్లో వైసిపి ప్రభుత్వం అబివృద్ధి కుంటుపడిందని కూటమి ప్రభుత్వం అదికారములోకి రాగనే ఒక పక్క అబివృద్ధితో పాటు మరొపక్క సంక్షే మానికి పెద్ద పీట వేస్తున్నామని మంత్రి చెప్పారు.అలాగే ప్రతి నెల 1వ తేదిన గ్రామాట్ల



పించనులు పంపినీ ఒక పండుగ వాతావర ణము నెలకొందన్నారు. గత ఐదుఏళ్లు జగన్ పానలో బటన్ నొక్కడం తప్పితే ప్రజలకు చేసిందిశూన్యమన్నారు.రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికి ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంత కష్మటైన ఈ కూటమి ప్రభుత్వం అమలు చేసి తీరుతుందన్నారు. టిడిపి వందరోజుల పానలో పించనులు పెంపు ల్యాండ్ టైటిల యాక్టు రద్దు దీపావలికి మహిళలకు ఉచితంగా మూడు సిలెండర్లు ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచితంగా రవానా సౌకర్యము కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమీషనరు నిరంజన్‌రెడ్డి డాక్టరు బాబన్ 12వ వార్డు కౌన్సిలరు కండే శ్యాంసుందర్‌లాల్ కౌన్సిలర్లు శ్రీదేవి, జైనాబి ఇసుక చాంద్,గాలి చంద్రశేఖరు, బింగుమల్లె శ్యాంసుందర్ గుప్తా, చిన్న వుశేని, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం..!



- కర్నూలును స్మార్ట్ సిటీగా చేస్తాం..
- పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తాం
- డ్వాక్రా మహిళలను అభివృద్ధి చేస్తాం
- పత్తికొండ నుండి మద్దికెర వరకు రూ.2.83 కోట్లతో
- పుచ్చకాయలమాడలో 203మందికి పక్కా గృహాలు మంజూరు

గతంలో ఇచ్చిన మాట ప్రకారం కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని, కర్నూలు సిటీని స్మార్ట్ సిటీగా తయారు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మంగళవారం పత్తికొండ మండలం పుచ్చకాయలమాడ గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని లబ్దిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. పుచ్చకాయలమాడకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు తెదేపా నాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. పరిశ్రమల శాఖ మంత్రి టిజీ భరత్,టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి,తుగ్గలి నాగేంద్ర దంపతులు, వెంకట్రాముడు, బత్తిన లోకనాథ్, వెంకటపతి, చెక్క గోపాల్, రామానాయుడు, తిరుపాల్ నాయుడు, తిరుపాల్, తిమ్మయ్యచౌదరి, మనోహర్‌చౌదరి తదితరులు సిఎం చంద్రబాబు పూలబొకేలు అందచేసి ఘనస్వాగతం పలికారు.

**పత్తికొండ,అక్టోబరు 1,ప్రభాతవార్త** ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు తలారి గంగమ్మ అనే మహిళతో మాట్లాడుతూ నీకు ఎంతమంది సంతానం వారు ఏం చేస్తున్నారని సిఎం అడుగగా నాకు ఇద్దరు కుమారులు వున్నారని తెలుపగా వారు ఏ వృత్తిలో ఉన్నా యని సిఎం అడుగగా పెద్దకుమారుడు ఐటిఐ చదివాడని,చిన్న కుమారుడు పదవ తరగతి చదివి బాడుగ ఆటో ద్వారా స్వయం ఉపాధి పొందుతున్నాడని తెలిపారు. రోజుకు ఆటో ద్వారా ఎంత మేరకు సంపాదిస్తున్నాడు అని సిఎం అడుగగా రోజుకు సుమారు రూ.200 -250వరకు సంపాదిస్తున్నానని తెలిపారు. అనంతరం వారికున్న నాలుగు ఎకరాల పొలంలో ఏ పంట వేశారని సిఎం అడుగగా ప్రస్తుతం శనగ పంట వేశామని తెలిపారు. మీకు వితంతు పెన్షన్ నాలుగు వేలు ప్రభుత్వం ఇస్తుందా అని సిఎం తెలుపగా గతంలో వితంతు పించన్



రూ.2వేలు ఇచ్చేవారని మీరు సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ఏప్రిల్,మే,జూన్ మూడు నెలల బకాయిలతో పాటు జూలై నెల పెన్షన్ రూ.7వేలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఐటిఐ చదివిన విద్యార్థికి ఒప్పంద ప్రాతిపదికన ఏదైన ఉపాధితో పాటు ఇల్లు కూడా మంజూరు చేయాలని గంగమ్మ సిఎంని కోరగా వెంటనే ఇల్లు మంజూరు చేయడంతో పాటు రెండో కుమారునికి ఎలక్ట్రికల్ ఆటో అందించేలా చర్యలు తీసుకోవాలని సిఎం జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. అలాగే ఐటిఐ పూర్తి చేసిన అబ్బాయికి కూడా నైపుణ్యపరంగా మెళకువలు నేర్చుకోవాలని సిఎం సూచించారు. అంతేకాకుండ..

• వివరాలు 2లో





## జిల్లా సహకార బ్యాంకులో.. కొనసాగుతున్న విచారణ..!

**: రూ.78లక్షలకు పైగా లావదేవిలలో ఉద్యోగులే చేతివాటం**
**: రిజినల్ మేనేజర్, సీఈఓ బ్యాంకులో పరిశీలన**
**: సస్పెండ్ అయిన ఉద్యోగులపై కేసు నమోదు చేస్తారా..?**
**: బ్యాంకు ఖాతాదారులకు భరోసా కల్పించే విదంగా ముందుంటాం**
**: ఆత్మకూరు జిల్లా సహకార బ్రాంచ్ మేనేజర్ పెద్దపులి రాజు**




**ఆత్మకూరు, అక్టోబర్01,ప్రభాతవార్త:** ప్రజా ధనాన్ని భద్ర పరుస్తున్న ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఖాతాదారులకు అన్ని విదాలుగా భద్రత కల్పిస్తామని ఆత్మకూరు జిల్లా సహకార బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ పెద్దపులి రాజు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని జిల్లా సహకార బ్యాంకులో ఉద్యోగులే చేతివాటం చేసి బ్యాంకుకు రావాల్సిన లావదేవీలలో అవినీతి జరిగిన విషయంపై జిల్లా బ్యాంకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ కొనసాగుతునే ఉందని అన్నారు. పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని అన్నారు. బ్యాంకు ఖాతాదారులకు అన్ని విదాలుగా సబ్సీడి రుణాలు అందించే విదంగా బ్యాంకు అధికారులు పనిచేస్తున్నారని గుర్తు చేశారు. బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న క్యాషియర్ అల్తాప్, పాసింగ్ ఆఫీసర్ రంగయ్యలపై ఉన్నతాధికారులు ఇది వరకే సస్పెండ్ చేయడం జరిగిందని అన్నారు. విధి నిర్వహణలో ఉంటూ బ్యాంకులో వచ్చే లావదేవీలను భద్ర పర్చాల్సిన అధికారులు తప్పు చేస్తే వీరిపై కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. త్వరలోనే న్యాయ విచారణ చేసి ఉన్నతాధికారులు కేసు నమోదు చేసే విదంగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. సరైన సమగ్ర విచారణ చేసి బ్యాంకుకు రావాల్సిన రూ.78లక్షలు పైగా రికవరిని త్వరలోనే చూపిస్తామని తెలిపారు. బ్యాంకులో జరుగుతున్న విషయాలను తెలుసుకునేందుకు మంగళవారం జిల్లా సహకార బ్యాంకు రిజినల్ మేనేజర్, సీఈఓ కలసి బ్యాంకును పరిశీలన చేయడం జరిగిందన్నారు.

# పోలీస్.. ఫెయిల్యూర్..!



- విచారణ చేతకాక.. అక్రమ నిర్బంధం
- దొంగతనం కేసులో రికవరీ చేయడంలో వైఫల్యం
- అక్రమ నిర్బంధంపై కోర్టు జోక్యంతో అనుమానితుల విడుదల
- క్రైమ్ పార్టీ చేతకానితనమా... అధికారుల నిర్లక్ష్యమా...

**కర్నూలు జిల్లా పోలీసుల వైఫల్యంపై జనాలు వ్యంగోక్తులు వేస్తున్నారు. దొంగతనం కేసులో అనుమానితుల నుండి రికవరీ చేయడం చేతకాక... అనుమానుతులను అక్రమంగా నిర్బంధించారు. రెండు.. మూడు రోజులు కాదు.. ఏకంగా 18 రోజులు నిర్బంధించారు. దీంతో కోర్టు అక్షింతలు వేసింది. అడ్వకేట్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్బంధంలో ఉన్న వారిని విడుదల చేసింది. అప్పటికి ఊరకుండని పోలీసులు మరో స్టేషన్ పరిధిలోని కేసు అంటూ నిందితులను అదుపులోకి తీసుకున్నారు. దీంతో పోలీసుల పనితీరుపై ప్రజలు కామెంట్లు చేస్తున్నారు. ఇదంతా పోలీసుల చేతకానితనము అని చెప్పక తప్పదు. ఇలాంటి ఘటనలు పోలీసుల పనితీరుకు మచ్చలుగా మిగిలిపోతాయనడంలో సందేహం లేదు...**

**కర్నూలు, అక్టోబర్ 01, ప్రభాతవార్త :** కర్నూలు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో గత నెల 12వ తేదీ నుండి ఇద్దరు అనుమానితులు అక్రమ నిర్బంధంలో ఉంచబడ్డారు. వారిని దొంగతనం కేసులో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాధారణంగా అనుమానితులను అదుపులోకి తీసుకున్నాక విచారించి వాస్తవం అని తేలితే.. వారిపై అభియోగాలు మోపడంతో పాటు వారు దొంగతనం చేసిన సొమ్మును సైతం రికవరీ చేసి కోర్టులో హాజరు పరుస్తారు. అయితే ఆ విచారణలో వారు దొంగలు కాదని తెలిస్తే వదిలేస్తారు. ఇదంతా పోలీసు వ్యవస్థలో సర్వ సాధరణం. అయితే అనుమానితులను పట్టుకు రావడం తప్పదు... వారిని విచారించక తప్పదు.. నిందితులను తేలితే అరెస్టు చూపించక తప్పదు.. కానీ ఈ వ్యవహారానికి అంతా పోలీసు వ్యవస్థలో కొన్ని పద్ధతులు ఉన్నాయి. ఆ పద్ధతులు మన కర్నూలు త్రి టౌన్ పోలీసులు మరిచిపోయినట్లున్నారు. అందులో రికవరీ సోమ్ము అనుమానితుల నుంచి కాక వారి కుటుంబ సభ్యుల ఆస్తులు అమ్మించి రికవరీ చేయాలనుకోవడం పెద్ద తప్పు. ఆ మేరకు ఒత్తిడి చేయడం పెద్దతప్పు. ఇక్కడ ఆస్తులు అమ్మి రూ.3లక్షలు తెచ్చి కట్టాలని వేధించినట్లు సమాచారం.

• వివరాలు 2లో

## రెడ్ క్రాస్ సంస్థను బలోపేతం చేస్తాం-కలెక్టరు

**నంద్యాల, అక్టోబరు 1,ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాల జిల్లాలో కొత్తగద ఏర్పాటైన రెడ్ క్రాస్ సంస్థను బలోపేతము చేయడము మనందరిన బాధ్యతఅని జిల్లా కలెక్టరు రాజకుమారి అన్నారు.మంగళవారము రామకృష్ణ సిజి కళాశాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అద్వర్యంలో నిర్వహించిన జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవ కార్యక్రమంలో అమె ముఖ్యఅథితిదిగా పాల్గొన్నారు. ముందుగ ఖరెడ క్రకాస్ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనంట్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ క్రాస్ జిలా చైర్మన్ దస్తగిరి రామకృష్ణా విద్యా సంస్థల అదినేత గడ్డంరామకృష్ణారెడ్డి కోఅర్డినేటరు హేమంతరెడ్డి ప్రిన్సుపలత్ సుబ్బయ్య, ఎన్సిసి కమాండెర్ అరవింద్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థను బలోపేతము చేయడము ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రెడ్ క్రాస్ అబివృద్దికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.ఇందులో రామకృష్ణవిద్యా సంస్థల విద్యార్థులు 60మంది రక్తదానము చేయడము అందరిక స్పూర్తిదాయకమన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిర మాటాల్డఉతూ జిల్లాఓ జిల్లా



కలెక్టరు సహకారముతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామనా ఒనరు. భవిషత్తులో ఇంకా బ్లడ్ స్టోరేజి సెంటర్స్ బ్లడ్ సెంటర్లు సిపిఅర్‌ఫస్ట్ ఎయిడ్ డిజాస్టర్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికు సిద్దం చేస్తున్నామని అందరూ సహకరి ంచాలని కోరారు. రామకృష్ణావిద్యా సంస్థ అదినేత గడ్డంరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మా కాలేజి సిబ్బంది విద్యార్థులు స్వచ్ఛందముగా సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడు ముందు ఉంటామని రెడ్ క్రాస్ సంస్థకు ఎల్లవేళల సహకరిస్తా మన్నారు. అనంతరము రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన పోలీసు శాఖ తరుపున సూర్యమౌళి అయుస్ యోగ సెంటరు ప్రభాత్ కళాశాల .రామకృష్ణ కాలేజి బేతంచెర్ల లైఫ్ యువనేత్ర అర్పిఇన్నాపెట్రోలు బంక్ గ్రీన్‌కోర్ ఎనర్జీ సంస్థ అళ్లగడ్డ పోలీసు శాఖ కోవెలకుంట్ల, జ్యోతి సిబిఎస్సి స్కూలు నంద్యాల బార్ అసోషియేషన్ సిఐటియు అఫీస్ బనగానపల్లె ,బండి అత్మకూరు సంజామలకు చెందిన పలు సంస్థలకు కలెక్టరు ప్రసంశా

## దసరా ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పార్థసారథి

**ఆదోని,అక్టోబరు 1,ప్రభాతవార్త :** పట్టణంలోని మున్సిపల్ మైదానంలో విజయదశమి శరన్నవరాత్రుల ఉత్స సమితి ఆద్వర్యంలో జరిగే దసరా ఉత్సవాలను ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మంగళవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. శ్రీ రాజయోగి పంచలింగేశ్వర స్వామి, సుబ్రమణ్య భారతి స్వామి,గురుసిద్ధ స్వామి,రామ నారాయణస్వామిల



చేతుల మీదుగా జరిగిన భూమిపూజ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మైదానంలో జరిగే పూజా కార్యక్రమాల్లో మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో నియోజకవర్గ ప్రజలంతా కూడా పాల్గొనాలని వారన్నారు. ఉత్సవ సమితి సభ్యులు కునిగిరి నీలకంఠ మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం హోమ కార్య క్రమం జరుగుతుందని హోమ కార్యక్రమంలో పాల్గొనే దంపతులు ముందు గానే తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఇంచార్జ గుడిసె ఆది కృష్ణమ్మ, ఉత్సవ సమితి సభ్యులు ఉపేంద్రకుమార్, బసవరాజు, నాగరాజుగౌడ్, సాయిప్రసాద్, అంజయ్, శ్రీకాంత్, సంజీవ్, వర్మ, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నందవరంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ

**- ఇంటింటికి తిరుగుతూ పెన్షన్లను పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**

**బనగానపల్లెరూరల్, అక్టోబర్1, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో మంగళవారం అక్టోబర్ 1వ తేది కావడంతో లబ్దిదారు లకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ లబ్దిదారులకు తానే స్వయంగా పెన్షన్లు పంపిణీ చేశారు. ముందుగా మ ంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి గ్రామానికి చేరుకోగానే టీడీపీ మండల అధ్యక్షులు, నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో తేదేపా నాయకులు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లల్లో వైకాపా ప్రభుత్వ హయాంలో పెన్షన్ రూ.3వేలు ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి



అధికారంలోకి వచ్చాక ప్రతి ఏటా రూ.250లు పెంచారని ఆయన గుర్తు చేశారు. కాని తేదేపా అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే బోనస్ రూ.3వేలు కలుపుకుని మొత్తం రూ.7వేలు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. అలాగే ప్రతినెల 1వ తేదినే పెన్షన్లను నిర్విఘ్నంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా సూపర్‌సిక్స్ లో ఇచ్చిన హామీలను కూడా ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు తేదేపా సంసిద్దంగా ఉందన్నారు. రానున్న దీపావళి పండుగ నుంచి దీపం పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా అర్హులకు ఉచితంగా మూడు వంట గ్యాస్ సిలిండర్లను అందజేస్తామన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రంలో అనేక చోట్ల రోడ్లు గుంతలు పడి నిర్వీర్యమయ్యాయని వీటిని బాగు చేసి ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పిస్తామన్నారు. అలాగే బనగానపల్లె నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి బనగానపల్లె రూపురేఖలు మారుస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తేదేపా, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేదవతి నగరడోణ ప్రాజెక్టులను పూర్తి చేయాలి

**– ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వీరభద్ర గౌడ్ వినతి**



**ఆలూరు రూరల్, అక్టోబర్1, ప్రభాతవార్త:** ఆలూరుకు తాగునీటి సమస్య తీరాలంటే నిధులులేక నిలిచిపోయిన వేదవతి, నగరడోణ ప్రాజెక్టులు పూర్తి చేయాలని ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. మంగళవారం పత్తికొండ నియోజకవర్గానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వీరభద్రగౌడ్ కలిసి వినతిపత్రం అందించారు. అలాగే బళ్లారి నుంచి కర్నూలుకు ఆర్‌అండ్‌బీ రహదారి ఏర్పాటుకు త్వరలోనే శంకుస్థాపన చేస్తానని సీఎం హామీఇచ్చినట్లు వీరభద్ర గౌడ్ తెలిపారు. అలాగే వేదవతి, నగరడోణ ప్రాజెక్టులకు కూడా త్వరలోనే పూర్తి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఇంట్లోని మహిళలందరు పొదుపు సంఘాలలో ఉన్నారా..లేదా..అని అడిగి తెలుసుకుని గతంలో పొదుపు సంఘాలు ప్రారంభించి మహిళలు ఆర్థికంగా పైకి వచ్చేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం తలారి గంగమ్మకు రూ.4వేల పెన్షన్ సిఎం అందచేశారు. గంగమ్మ కుటుంబ సభ్యులు సిఎం చంద్రబాబును శాలువా,పూలమాలతో సత్కరించారు. అలాగే చింతగింజల వెంకటేష్ అనే వ్యక్తికి పెన్షన్ అందచేశారు. చివరగా చింతగింజల వెంకటేష్ కుటుంబ సభ్యులు అందచేసిన పాలు తాగి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామని సిఎం తెలిపారు. అనంతరం గ్రామంలో రూ.2.83కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబంధించిన ఫైలాన్ ఆవిష్కరణ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. తదనంతరం ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో రూ.99లకే మద్యం అందిస్తామని,డ్వాక్రా మహిళలను అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే పత్తికొండ నుండి మద్దికెర వరకు రూ.2.83కోట్లతో డబల్ రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. పుచ్చకాయలమాడలో 203మందికి పక్కా గృహాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,కార్యకర్తలు,నందమూరి అభిమానులు,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్.. ఫెయిల్యూర్..!



**(మొదటి పేజీ తరువాయి ) :** ఈ కేసుకు సంబంధించి విశ్వసనీయ సమాచారం మేరకు... కర్నూలు నగరంలో ఇళ్ల దొంగతనాలు జరిగాయి. అందులో మూడవ పట్టణం పోలీస్ స్టేషన్ పరిధిలో 17 ఇల్లులు ఉన్నాయి. నాలుగో పట్టణం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇల్లు ఉంది. మొదట నాలుగో పట్నం పోలీసులు అనుమానితులను అదుపులోకి తీసుకున్నప్పటికీ.. తమ పరిధిలో ఎక్కువ ఇండ్లు ఉన్నాయని అనుమానితులను త్రీ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే 1/2 కేజీ వెండి, సుమారు 20 తులాల బంగారం, ఒక వాహనం, కొంత డబ్బు రికవరీ చేసినట్లు తెలుస్తోంది. కాగా అనుమానితులు మూడు లక్షల రూపాయల డిజిటల్ ట్రాన్సాక్షన్ చేశారు. ఆ డబ్బు కూడా దొంగతనంకు సంబంధించిన డబ్బు అని.. రికవరీ చేయాలని పోలీసులు పట్టుబట్టారు. అయితే దొంగతనం పై ఫిర్యాదు చేసిన వారిలో కొందరు వారి ఇళ్లలో పోయిన సొమ్ము కన్నా అదనంగా సొమ్ము ఉందంటూ ఫిర్యాదులలో పేర్కొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ క్రమంలో రికవరీ సొత్తుకు ఫిర్యాదులో చూపించిన సొత్తుకు పొంతన కుదరడం లేదు. ఈ వ్యత్యాసాన్ని గుర్తించలేని పోలీసులు అనుమానితులను మరింత రికవరీ కోసం విచారించసాగారు... కాదు కాదు.. వేధించసాగారు. పోలీస్ స్టేషన్లో రెండు వారాలుగా తీవ్ర ఒత్తిడికి గురి చేశారు.

దొంగతనం జరిగింది స్థానికంగా ఉన్న ఇళ్లలో దొంగతనం చేసింది స్థానికులే కావడంతో ఈ కేసులో విచారణ మహా అయితే నాలుగు రోజుల నుంచి వారం రోజుల్లో పూర్తి చేయవచ్చు. కానీ బడా బడా క్రైమ్ పార్టీ పోలీసులు విచారణ జాప్యం చేయడంతో వివాదం అయింది. ఇందులో పోలీస్ అధికారులు సైతం నిర్లక్ష్యంలో ఉన్నారు. రెండు వారాలపాటు ఒకటే కేసులో నిందితులను స్టేషన్ లో పెట్టుకోవడం ఎంతవరకు సమంజసమని ఆలోచించ లేకపోయారు. అంతగా అనుకుంటే రాత్రిపూట కుటుంబ సభ్యుల పూచితో ఇళ్లకు పంపించి ఉండవచ్చు. కాని కుటుంబ సభ్యులను స్టేషన్‌కు పిలిపించి అనుమానితులతో మాట్లాడించారు. వారం, 10 రోజుల్లో తమ వారు బయటకు వస్తారని అనుకుంటూ.. చివరకు విసిగిపోయిన అనుమానితుల కుటుంబ సభ్యులు న్యాయవాదిని ఆశ్రయించారు. వారు జడ్జిని ఆశ్రయించడంతో సెక్షన్ 100 పిటిషన్ మేరకు అడ్వకేట్ కమిషన్ ఏర్పాటు చేసి అనుమానితులను బయటకు తీసుకువచ్చారు. ఈ కేసు విచారణలో పోలీసుల జాప్యమే వివాదానికి కారణమని చెప్పక తప్పదు. ఇలాంటి పోలీసులు, అధికారులు చేసే పనులతో ఎన్నో సక్సెస్‌లు సాధిస్తున్న పోలీస్ శాఖ ఎప్పుడు విమర్శలమయమవుతోంది. ఇలాంటి వారిని ప్రోత్సహించకుండా వారికి సరైన గుణపాఠం చెబితే భవిష్యత్తులో నిర్లక్ష్యంతో వ్యవహరించి పోలీస్ శాఖ పరువు తీయకుండా సక్రమంగా పనిచేస్తారని కొందరు రిటైర్డ్ పోలీసులు భావిస్తున్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**– ఒండుట్ల, పైపోగుల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టిన వ్యవసాయ అధికారులు**

**గడివేముల, అక్టోబర్01, ప్రభాతవార్త:** మండలంలోని ఒండుట్ల, పై పోగుల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించినట్లు వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి తెలిపారు. మట్టి పరీక్ష ఫలితాల పత్రాలను రైతులకు అందజేసి వివరించారు. అలాగే పాడిపంటల మాస పత్రిక పుస్తకాలను సంబంధిత రైతులకు అందజేయడం జరిగిందన్నారు. ఇందులో వ్యవసాయ మరియు అనుబంధ శాఖలకు సంబంధించిన సమాచారం రైతులకు తెలుసుకోవడం జరిగిందన్నారు. సాధారణ విత్తన పంపిణీలో భాగంగా పప్పుశనగ మండలానికి 300 క్వింటాళ్లు మంజూరయ్యిందన్నారు. జేజీ-11 రకం ధర క్వింటాల్ రూ.9400 ఉండగా 25 శాతం సబ్సిడీతో రైతు కట్టాల్సిన ధర క్వింటాల్ రూ.7050 చెల్లించాల్సి ఉంటుందన్నారు. రైతులు పాసు పుస్తకం, ఆధార్‌కార్డు తీసుకొని రైతు సేవా కేంద్రం సిబ్బంది సంప్రదించాలన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# 3నుంచి పాఠశాలలకు దసరా సెలవులు

**నంద్యాల టెక్కె, 01 అక్టోబర్, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు అక్టోబరు 3వ తేది నుండి దసరా సెలవులు ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖ ఆధికారి కె.సుధాకర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోబరు 3వ తేది నుండి 13వ తేది వరకు దసరా సెలవులు ప్రకటించిందని సెలవు దినాల్లో పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ప్రత్యేక తరగతులు నిర్వహించకూడదన్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తే యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇందుకు ఏఈఓ, ఎంఈఓలు బాధ్యత వహించాల్సి ఉంటుందని డీఈఓ తెలిపారు.

# పాఠశాల దేవాలయం లాంటిది శుభ్రత మనభాధ్యతే

**-రాయలసీమ రిటైర్డ్ ఐజీ ఇక్బాల్**



**గోనెగండ్ల అక్టోబరు 1 ప్రభాతవార్త :** పాఠశాల దేవాలయంతో సమానం కావున దాని శుభ్రత మన అందరి బాధ్యత అని రాయలసీమ రిటైర్డ్ ఐజీ ఇక్బాల్ అన్నారు.మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు.పాఠశాలలోని పరిసరాలు అపరిశుభ్రంగా చెత్తతో నిండి ఉండడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు.పంచాయతీ సిబ్బందిని పిలిచి వారితో కలసి చెత్తను శుభ్రం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 2018లో రాయలసీమ ఐజీగా ఉన్నప్పుడు గోనెగండ్ల పాఠశాలకు వచ్చానని అప్పుడు పాఠశాల భయట ప్రాంతం అంతా మురికితో నిండి ఉండిందని ఆందుకు తాను సహకరించి మురికి కాలువను ఏర్పాటు చేశామని తెలిపారు.మన పాఠశాలను మనమే శుభ్రం చేసుకోవాలని ఇది మన పిల్లలకు కూడా నేర్పాలని సూచి ంచారు.అనంతరం ఆయన గోనెగండ్ల పంచాయతీ కార్యదర్శి సతీష్‌ను శాలువ కప్పి పూలమాలతో సన్మానించారు.పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ శానిటరిఇన్స్‌పెక్టర్ మలాంగ్,అనిల్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వాతి వేడుకలకు ఏర్పాట్లు



**బనగానపల్లె, అక్టోబర్1, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని రవ్వలకొండ సమీపంలో చెంచులక్ష్మీసమేత పావన నరసింహస్వామి దేవస్థానం నందు ఈనెల 5వ తేదిన శనివారం స్వాతివేడులకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, ధర్మకర్త, నిర్మాణకర్త, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్య క్షులు, విశ్వహిందు పరిషత్ ప్రచారకులు మరియు ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా పావన నరసింహమూర్తి మాట్లాడుతూ ఈ దేవస్థానం నందు ఆగస్టు 11వ తేదిన శ్రావణ మాసం నవనరసింహులు, నవగ్రహాలు ప్రతిష్ట చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో నవనరసింహ, నవగ్రహాలు ఇది రెండవదని మొదటిది ఆళ్లగడ్డ నరసింహస్వామి అహోబిలం దగ్గర యోగానంద దగ్గర ఉందని తెలిపారు. బనగానపల్లె పట్టణం, మండలంలోని చుట్టుపక్కల గ్రామాల వారు అహోబిలం పోనివారు ఇక్కడ తిరిగినచో అహోబిలంలో తిరిగినట్లేనని తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని తెలియజేశారు. గర్భగుడిలో చెంచులక్ష్మీసమేత పావన నరసింహస్వామి ప్రతిష్టించింది అది కాకుండా పుట్టుశిల, స్వయంభు శివలింగం, పుట్ట నాగులు, శ్రీకృష్ణులు, నంది, బ్రహ్మంగారు, నవనరసింహులు, నవగ్రహాలు, శిల్పలు ప్రతిష్టించడం జరిగిందన్నారు.

# అంగరంగ వైభవంగా ఎల్లార్తి ఉరుసు జియారత్ ఉత్సవాలు

**హోళగుంద, అక్టోబర్1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో వెలసిన హజరత్ షేక్షావలి, షాషావలి దర్గాల ఉరుసు, జియారత్‌లు అంగరంగ వైభవంగా అశేష జనవాహిని మధ్య జరిగిందని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి సబిహా పర్వీన్ దర్గా, ఈవో ఇమ్రాన్, ఎల్లార్తి గ్రామ సర్పంచ్ కురువ చాముండేశ్వరిలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతసామరస్యాని కి ప్రతీకగా హజరత్ షేక్షావలి, షాషావలి గంధం, ఉరుసు, జియారత్‌లు ప్రశాంతంగా ముగిశాయన్నారు. ఎల్లార్తి దర్గాల పీఠాధిపతి నూర్‌బాబా ఆధ్వర్యంలో ఉరుసు, జియారత్‌ల్లో భాగంగా దర్గాల్లో ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారన్నారు. అలాగే దర్గాకు వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం, శానిటేషన్, మెడికల్ క్యాంప్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటుచేశామని ఇందుకు సహకరించిన ప్రతిఒక్కరికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్య ఆధ్వర్యంలో ఆలూరు సీఐ శ్రీనివాసనాయక్, హోళగుంద ఎస్ఐ బాలనరసింహులు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేత దర్గాప్ప, ఎస్.కె.గిరి, వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ సోహేల్, గ్రామ ప్రజలు బి.మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# పేద యువతి వివాహానికి డాక్టరు వితరణ

**కోవెలకుంట్ల, అక్టోబరు 1,ప్రభాతవార్త**



పట్టణంలోని పేద యువతి వివాహమునకు డాక్టరు రామిరెడ్డి రూ 5000వితరణ చేశారు. డాక్టరు రామిరెడ్డి పేద యువతుల వివాహాలకు చీర సారేకు గాను అడిగిన వారికి లేదు అనే మాట రాకుండా ఎవరు వెళ్లి చెయ్యి చాచి అడిగిన వారికి రూ 5000ఆర్థిక సహాయం చేస్తున్నారు.అందులో బాగంగా మంగళవారము కోవెలకుంట్ల పట్టణంలోని స్టేట్ బ్యాంకు దగ్గర నివాసముంటున్న భూలక్ష్మి కూతరు రాజేశ్వరి వివాహానికి రూ 5000నగదును అందించారు.

# జాతీయ రహదారిలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయండి

**బండిఆత్మకూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్తః** జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని సిపిఎం నాయకులు అన్నారు. మండలంలోని పార్నపల్లె గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామశాఖ మహాసభ కా మ్రేడ్ వాసు అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ నాయకులు రత్నమయ్య, రామచంద్రుడు, డేవిడ్, రైతు సంఘం నాయకులు సుధాకర్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా జాతీయ రహదారిలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని పోరాటం చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో నిర్వహించే మహాసభల కర్తవ్యాలను ఈసభలో చర్చించుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో గ్రామ అభివృద్ధి కోసం మరిన్ని పోరాటాలు చేస్తామని టిడిపి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామిలను అమలు చేయాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రుణాలు ఇవ్వాలన్నారు. అనంతరం సిపిఎం పార్టీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. గ్రామశాఖ కార్యదర్శిగా రాజు, సభ్యులుగా వాసు, నాగరత్నం, వాబుబాబు, మధు, మహేష్, సుధాకర్‌రెడిడ, రాజు, నారాయణ, రాముడు, శ్రావణ్, శ్రీను, కౌలు రైతు సంఘం నాయకుడు నరసింహుడును తదితరులను ఎను ్నకోవడం జరిగింది.

# వ్యవసాయలంలో రసాయనాల వినియోగం తగ్గించాలి

**కొత్తపల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార్తః**

వ్యవసాయంలో రసాయన వినియోగం తగ్గించాలని మండల వ్యవసాయ అధికారి కె మహేష్ రైతులకు సూచించారు. ఆయన మంగళవారం మండలంలోని శివపురం, గుమ్మడాపురం గ్రామంలో పొలం పిలుసో ్తంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర భ్ంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో రసాయనాలు తగ్గించి వినియోగాన్ని తగ్గ ్ంచి ప్రత్యామా ్నయంగా సేంద్రియ ఎరువులు, పురుగుల మందుల వినియోగాన్ని పెంచి ఆరోగ్యపంటలు పండించాలన్నారు. పొలం పిలుసో ్తంది కార్యక్రమం ద్వారా రైతులు మేలైన పద్ధతులు పాటించి వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో శివపురం గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, పట్టుపరిశ్రమ అధికారి మూర్తి, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగభద్రత కల్పించాలి

**– ఎక్సైజ్ స్టేషన్ వద్ద నిరసన తెలిపిన ఔట్‌సోర్సింగ్ సిబ్బంది**

**ఆలూరు రూరల్, అక్టోబర్1, ప్రభాతవార్త:** ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మంగళవారం స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ వద్ద వైన్‌షాప్‌ల్లో ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేసే సూపర్‌వైజర్లు, సేల్స్‌మ్యాన్‌లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం వైన్‌షాప్‌ల్లో సూపర్‌వైజర్లుగా, సేల్స్‌మ్యాన్‌లుగా ఔట్‌సోర్సింగ్ విధానంలో తీసుకుని ఉపాధి కల్పించిందన్నారు. దీని కోసం మేం గతంలో చేస్తున్న పనులను వదులుకుని వచ్చామని కాని ఈ ప్రభుత్వం ప్రైవేట్ వైన్‌షాప్‌ల ఏర్పాటుచేసుకునేందుకు అనుమతి ఇవ్వడంతో తాము ఉపాధి కోల్పోయి తమ కుటుంబాలు రోడ్లమీద పడతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 30వ తేదితో మద్యం షాప్‌ల్లో విధులు నిర్వహించే గడువు ముగిసిందని తిరిగి రెన్యూవల్ చేసి ఉద్యోగభద్ర కల్పించాలని విశ్వనాథ్ స్వామి, రవికుమార్, మురళీమోహన్, బసవయ్య స్వామిలు ముఖ్యమంత్రిని కోరుతున్నారు.

# ఆత్మకూరు క్రీడాభారతి డివిజన్ అధ్యక్షుడిగా బిజ్జం సుబ్బారెడ్డి

**బండిఆత్మకూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్తః**



రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం క్రీడాభారతి కమిటీ ఎన్నికలు జరిగాయి. క్రీడాభారతి కమిటీ ఎన్నికల్లో భాగంగా బండిఆత్మకూరు గ్రామానికి చెందిన రాఘవేంద్ర స్కూల్ కరస్పాండెంట్, నంద్యాల జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డిని ఆత్మకూరు క్రీడాభారతీ డివిజన్ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈకమిటీలను రాష్ట్ర క్రీడాభారతీ అధ్యక్షుడు శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్ మరియు ఉపాధ్యక్షుడు రామకృష్ణ విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి అధ్యక్షతన ఈకమిటీలను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా బిజ్జం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని డివిజన్‌లలో క్రీడాభారతీ కమిటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో క్రీడల్లో ప్రతిభకలిగిన యువతీ, యువకులను గుర్తించి వారికి క్రీడల్లో రాణించి మంచి గుర్తింపు వచ్చేవిధంగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు క్రీడల పట్ల అసక్తి పెంచడంతో విద్యార్థుల్లో మానసికంగా ఉల్లాసం, శారీరక సౌష్టంగా ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. క్రీడల్లో ప్రతిభ వున్న యువతీ యువకులకు వారిభవిష్యత్తుకు బంగారు బాటగా దోహదపడేవిధంగా క్రీడాభారతీ కమిటీలు అన్ని నియోజకవర్గాల్లోని మండలాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో ఈనెల 3నుంచి అమ్మవారిశాలలో శరన్నవరాత్ర మహోత్సవాలు

**వెల్దుర్తి, అక్టోబర్1, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని అమ్మవారిశాలలో వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఈనెల 3నుంచి 13వ తేది వరకు శరన్నవరాత్ర మహోత్సవాలు ఆర్యవైశ్య సంఘం,కార్యవర్గసభ్యులతో కలిసి నిర్వహిస్తున్నట్లు ఆపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అమ్మవారు నిత్యం ఒక అలంకారంలో ఈ నవరాత్రుల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈనెల3న గురువారం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరిదేవి అలంకారం,తిరివీధి రాంప్రసాద్, వంశీధర్,తిరివీధి నారాయణ శెట్టి,తిరివీధి వెంకటరమేష్, మోచర్ల అనంతమ్మ శెట్టి కుమారులు,మోచర్ల వెంకటరమణయ్య కుమారులు అర్చన సేవా భక్తులుగా ఉన్నారు.అక్టోబర్ 4న శుక్రవారం శ్రీ బాలత్రిపుర సుందరిదేవి అలంకారం,అత్తులూరి లక్ష్మీదేవమ్మ కుమారుడు ఎ.సుధాకర్(ఎ.క్రిష్ణకిరణ్,ఏపి ఆర్యవైశ్య మహాసభయువజనసంఘం జనరల్ సెక్రటరీ),తిరివీధి వెంకటసురేంద్ర,కల్లమడి సుబ్రహ్మణ్యం(ఎస్ఎస్ఆర్),కల్లమడి చక్రపాణి,5న శనివారం శ్రీ గాయత్రిదేవి అలంకారం,టి.కృష్ణమోహన్ అర్చన సేవాభక్తులుగా ఉంటారన్నారు.6న ఆదివారం లలితా త్రిపుర సుందరదేవి అలంకారం,సముద్రాల వెంకటేశ్వర్లు కుమారులు,కొత్తూరు పాండురంగయ్య,7న సోమవారం శ్రీ అన్నపూర్ణదేవి అలంకారం,చాటకొండ మధు రాఘవేంద్ర ప్రసాద్,ఎన్‌విఎస్.నూకల వెంకటేశ్వర్లు,8న మంగళవారం శ్రీ మహాలక్ష్మీదేవి అలంకారం,నాగేళ్ల శ్రీనివాసులు,కుమారులు,వేముల లక్ష్మణస్వామి(గోల్డ్ శేషు)అర్చన సేవా భక్తులుగా ఉన్నారు.9న బుధవారం శ్రీ సరస్వతిదేవి అలంకారం,అత్తులూరి సుధాకర్,చిన్ని శ్రీనివాసులు,చాటకొండ మద్దయ్య,వేముల లక్ష్మణస్వామి,తిరివీధి శేషుబాబు,కందూరు వెంకట శేషఫణి,10న గురువారం శ్రీ దుర్గాదేవి(దురా ్గష్టమి)అలంకారం,సముద్రాల శ్రీరాములు,అత్తులూరి సుబ్రహ్మణ్యం,కుమారులు(గణేష్ ట్రేడర్స్),11న శుక్రవారం శ్రీ మహిషాసురమర్దిని దేవి(మహార్నవమి),ఆర్యవైశ్యసంఘం వెల్దుర్తి వారిచే పూజలు ఉంటాయన్నారు.12న శనివారం విజయదశమి,దసరా,అమ్మవారికి ఒంగోలు సాయిప్రసాద్,నగరూరు.నగేష్‌గుప్త,13న ఆదివారం వసంతోత్సవం ఉంటుందన్నారు.ఈ పూజా కార్యక్రమాలు వై.విశ్వనాథశర్మ అర్చకత్వమున ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు,తిరివీధి రాంప్రసాద్,వంశీధర్,తిరివీధి నారాయణ శెట్టి,తిరివీధి వెంకటరమేష్, సముద్రాల వెంకటేశ్వర్లు,అత్తులూరి సుబ్రహ్మణ్యం,అత్తులూరి సుధాకర్,టి.వి.కిషోర్, సముద్రాల సురేష్‌బాబు,తిరివీధి వెంకట సుధీంద్ర,వెల్దుర్తి ఆర్యవైశ్యసంఘం కార్యవర్గ సభ్యులు ఒంగోలు సాయిప్రసాద్,ఎ.కళ్యాణ్,ఎ.కిరణ్,ఐడియా శివ,గోల్డ్‌శేషు,అమ్మవారిశాల శీను తదితరులు పాల్గొన్నారు.

# హిందూదేవాలయాలను ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో హిందూ సమాజానికి అప్పగించాలి

**కర్నూలు విద్య, అక్టోబర్ 1, ప్రభాతవార్తః**




విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా సమితి అధ్వర్యంలో మంగళవారం జిల్లాలోని ఇతర హిందూ ధార్మిక సామాజిక సంస్థలను కుల సంఘాలను అశేష హిందూసమాజాన్ని కలుపుకొని హిందూ ఆలయాల్లో జరుగుతున్న అనేక దోషాలను తొలగించాలని దేవాలయ ధర్మదాయశాఖను రద్దుచేయాలని తిరుమల తిరుపతి ప్రసాదాల తయారిలో కలుషితం జరిగిందన్న వార్తలు అశేష హిందూ సమాజాన్ని విపరీతమైన కలతలకు గురిచేసిందని సుప్రీంకోర్టు జడ్జీతో విచారణ జరిపించి నిజ నిజాలను వెలికితీసి సంబంధిత దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తు కర్నూలు నగర నడిబొడ్డున ఉన్న చారిత్రత్మక కొండారెడ్డి బురుజు నుండి జిల్లా కలెక్టరు కార్యాలయం వరకు మహార్యాలీ ధర్నాలో వందలాది మంది ఓం నమోఃవెంకటేశాయనమః అంటూ ధార్మిక సంస్థల ప్రతినిధులు, కుల సంఘాలు, కార్యకర్తలు, ఇతర హిందూ సంస్థల ప్రతినిధులు కాషాయ ధ్వజాలను చేతబూని మహార్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా రాజులు మహారాజులు జమిందారులు ఇచ్చిన వేలాది ఎకరాలతో ఎంతో వైభవంగా ధార్మిక పరిషత్ ఆధ ్వర ్యంలో ఎంతో వైభవంగా శోభిల్లిన దేవాలయాలు నేడు దేవాదాయ-ధర్మాదాయశాఖ దేవాలయాలపై అజమాయిషి ప్రారంభించిన నాటి నుండి హిందూ సనాతన ధర్మం దేవాలయాల వ్యవస్థ సర్వనాశనం అయింది. ఈకార్యక్రమంలో ప్రాణేష్ రాష్ట్ర సహకార దర్శి, గౌరి రాష్ట్ర మాతృశక్తి, రాష్ట్ర కోశాధికారి సందడి మహేష్, గూడ సుబ్రమణ్యం రాష్ట్ర కోశాధికారి, తుమ్మకుంట ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర విశేష సంపర్క ప్రముఖ్, నీలి నరసింహ రాష్ట్ర సామాజిక సమరసత టోలి సభ్యులు, విభాగ్ బజరంగ్ దళ్ కన్వీనర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు ఎక్సైజ్ సిఐగా రమేష్ రెడ్డి..

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 01 ప్రభాతవార్త:**



ఎమ్మిగనూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పరిధిలో ఆయా మండలాల్లో అక్రమ కర్ణాటక మద్యం, నాటుసారాపై నిఘా ఉంచడం జరుగు తుందని ఎమ్మిగనూరు నూతన ఎక్సైజ్ సిఐ రమేష్ రెడ్డి తెలిపారు. మంగళవారం నూతనంగా భాద్యతలు స్వీకరించారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ సెబ్ నుంచి ఎక్సైజ్ శాఖకు వీలినం అయిన తరువాత మదనపల్లి స్టేషన్ నుంచి ఎమ్మిగనూరుకు బదిలీ కావడం జరిగిందన్నారు. ఆంధ్ర, కర్ణాటక సరిహద్దు నందు అక్రమ మద్యం తీసుకువచ్చే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నియోజక వర్గంలోని బ్రాందీ షాపులు, రెస్టారెంట్ అండ్ బార్లు తప్పకుండా ధరలు అమలు చేయాలన్నారు. నూతన ఎక్సైజ్ పాలసీ అక్టోబర్‌లో విడుదలవుతుందని నూతన షాపులు వచ్చే లోపు పాత షాపులు కొనసాగుతాయని తెలిపారు. అదేవిధంగా నూతన ఎక్సైజ్ ఎస్ఐగా షేక్ ఇస్మాయిల్ భాద్యతలు చేపట్టారు.

# ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పేదలకు ఎంతో ఆర్థిక భరోసా

**టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి**



**ఆత్మకూరు, అక్టోబర్01, ప్రభాతవార్త:** టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో వృద్దులకు, వితంతు, వికలాంగులకు ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణి కార్యక్రమాని చేపడుతున్నామని టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కరివేన గ్రామంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో వృద్దులకు, వితంతువులకు రూ.4వేలు పెన్షన్ అందించడం హర్షించదగ విషయమన్నారు. వికలాంగులకు రూ.6వేలు ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పంపిణి చేస్తున్నామని వివరించారు. ప్రతినెల 1వతేదిన ఇళ్ళ దగ్గరకు వెళ్లి అధికార యంత్రాంగంతో కలసి టిడిపి నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు క్లస్టర్ ఇంచార్జీలతో ఒక రోజులోనే పెన్షన్ కార ్యక్రమాని పెద్దఎత్తున్న చేపడుతున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పేదలకు భరోసాగా నిలిచాయన్నారు. నియోజకవర్గ అభివృద్ది కొనసాగాలంటే ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డితోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార ్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, వ్యవసాయ సలహ మండలి మాజీ చైర్మన్ కొండలరావు, కరివేన గ్రామ టిడిపి యువ నాయకులు దినకర్ రావు, రమేష్, కార్యకర్తలు, పెన్షన్ లబ్దిదారులు తదితరులు పాల్గోన్నారు.

# వరిలో పొటాష్ ఎరువుల వాడకంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది



**నంద్యాల టెక్కె, 01 అక్టోబర్, ప్రభాతవార్త:** వరి పంటసాగులో 20కేజీల పొటాష్ ఎరువులను వాడడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని సహాయ వ్యవసాయ సంచాలకులు డి.రాజశేఖర్ రైతులకు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి ఇ.ప్రసాదరావు ఆధ్వర్యంలో మంగళవారం నంద్యాల మండలంలోని కొత్తపల్లె, బిల్లల్లాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏడీఏ రాజశేఖర్ మాట్లాడుతూ వరి సాగులో సమగ్ర పోషకాల యాజమాన్య పద్ధతులను పాటించాలని, వరిలో రోగ నిరోధక శక్తి పెరగడం వల్ల తెగుళ్ళు, పురుగుల ఉధృతి తగ్గుతుందని తెలిపారు. వరి ప్రధాన పంట కావడం వల్ల ఎలుకల ఉధృతి అధికంగా ఉంటుందని దీంతో 5నుండి 10శాతం దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందని ఇందుకోసం వ్యవసాయ అధికారులు పంపిణీ చేసే మందులను వాడడం ద్వారా ఎలుకల బారి నుండి పంటను రక్షించుకోవచ్చని తెలిపారు. ఏఓ ప్రసాదరావు మాట్లాడుతూ రైతులు 3సంవత్సరాల కొకసారి మట్టి పరీక్షలు చేయించుకుని మట్టి పరీక్ష ఆధారిత ఎరువులను వాడుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయాధికారి ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, ఏఈఓ రవికుమార్, వీఏఏలు చక్రధర్‌రెడ్డి, శివనాయక్, వీహెచ్ఏ అనూష, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

# గోనెగండ్ల మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**– పరుగుపందెం,లాంగ్‌జంప్,హాకీ,త్రోబాల్ తో పాటు పలు క్రీడాల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక**

**గోనెగండ్ల అక్టోబరు 1 ప్రభాతవార్త**




గోనెగండ్ల మోడల్ స్కూల్ లో సీనియర్ ఇంటర్ మీడియట్ లో చదువుతున్న విద్యార్థులు తమ ప్రతిభను కనపరచి పలు క్రీడాలలో రాష్ట్ర స్థాయికి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రిన్సిపల్ షహినా పర్వీన్ తెలిపారు.ఆమె మాట్లాడుతూ రాష్ట్ర స్థాయికి జరిగిన పోటీలలో గోనెగండ్ల మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచారన్నారు.మహేంద్ర 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం,200 మీటర్ల పందెంలో రెండవ స్థానంలో నిలిచారన్నారు.100మీటర్ల పరుగు పందెంలో ఖాసీం ముడోస్థానం లో నిలిచారని ,ముస్తాఫా లాంగ్‌జంప్‌లో మూడో స్థానంలో,క్రికెట్‌లో ఓంకార్,హాకీలో బాబు ,బ్యాడ్మింటన్‌లో నరేంద్రనాయుడు,శేషన్న,త్రోబాల్‌లో గణేష్‌లు జిల్లా స్థాయిలో విజయం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని ఆమె తెలిపారు.అలాగే మండల స్థాయి సైన్స్ చక్రముఖి పరీక్షలలో శ్రీకాంత్,ఇంతియాజ్,భాస్కర్‌లు ప్రతిభ కనపరచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.అన్నిరంగాలలో అభివృద్ది పదంలో నడుస్తున్న విద్యార్థులను పాఠశాల సిబ్బంది మంగళవారం అభినందించింది. ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సస్యరక్షణలు చేపట్టి పంటలను కాపాడుకోవాలి

**వెల్దుర్తి, అక్టోబర్1, ప్రభాతవార్త**



సస్యరక్షణలు చేపట్టి పంటలను కాపాడుకోవాలని జిల్లా ఎరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్.పి.సుజాతమ్మ తెలిపారు.మండలంలోని రామళ్లకోట గ్రామంలో వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల క్షేత్ర సందర్శన మంగళవారం మండల వ్యవసాయాధికారి ఏఓ అక్బర్‌బాష అధ్యక్షతన నిర్వహించారు. రామళ్లకోట, పుల్లగుమ్మి గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్.పి.సుజాతమ్మ, వ్యవసాయశాఖ,ఉద్యానవనశాఖ అధికారులు రైతులతో ముఖాముఖిగా వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.పంటలకు వచ్చే పురుగులు,వాటినివారణ చర్యలు వివరించారు.పండ్లతోటల గురించి ఉద్యనవనశాఖ అధికారులు వివరించారు.

# బనగానపల్లె శాస్త్రికి స్వర్ణ నంది అవార్డు



**బనగానపల్లె, అక్టోబర్1, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన కటారు వెంకటరాముడు శాస్త్రికి జ్యోతిష్య శాస్త్రంలో ప్రజలకు ఇరవై సంవత్సరాల నుండి విశేష సేవలు అందించడం జరిగిందని బనగానపల్లె పట్టణ ప్రజలు చెబుతున్నారు. బనగానపల్లె పట్టణమే కాకుండా వేరే రాష్ట్రాల నుంచి కూడా వెంకటరాముడు శాస్త్రికి దగ్గరకు వచ్చి జ్యోతిష్యం చెప్పించుకుంటున్నారని ప్రజలు తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన అవార్డు ప్రధానోత్సవంలో తెలంగాణ అసెంబ్లీ మాజీ స్పీకర్ మధుసూదనాచారి బనగానపల్లెకు చెందిన కటారు వెంకటరాముడు శాస్త్రికి జ్యోతిష్య శాస్త్రంలో ప్రజలకు విశేష సేవలు అందించినందుకుగాను స్వర్ణనంది అవార్డు ప్రధానం చేయడం జరిగిందని పట్టణ ప్రజలు తెలిపారు. వీరు ఇంతకు మునుపే పలు అవార్డులు పొందడం జరిగిందని ప్రజలకు హితం చేసేవారని ఎక్కడ ఉన్న రాణిస్తారు, ప్రజల్లో తగిన గుర్తింపు లభిస్తుందని వారి సూచనలు, సలహాలు పాటిస్తారని పట్టణ ప్రజలు తెలిపారు.

# బనగానపల్లె విద్యార్థికి మెడిసిన్ సీటు

**బనగానపల్లె, అక్టోబర్1, ప్రభాతవార్త:**



బనగానపల్లె పట్టణంలోని నీట్ ర్యాంక్ సాధించిన ఎం.కలీమ్ అనే విద్యార్థి మెడిసిన్ సీటు పొందాడు. నీట్ ర్యాంక్ ఆధారంగా మెడిసిన్ సీటు కేటాయిస్తూ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ ఫేజ్-2 ఫలితాలను ఆదివారం వెల్లడించారు. పట్టణంలోని మంగళవారం పేటకు చెందిన ఎం.సలాం గోల్డ్ స్మిత్ కుమారుడు ఎం.కలీల్ నీట్‌లో 653 మార్కులతో 650 స్టేట్ ర్యాంక్ సాధించి ర్యాంక్ ప్రకారం కర్నూలు గవర్నమెంట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కాలేజి వైద్యవిద్య అభ్యసించేందుకు సీటు కేటాయించారు. మెడిసిన్ సీటు పొందిన ఎం.కలీల్ స్థానిక గవర్నమెంట్ జెడ్పీహెచ్ పాఠశాలలో 10వ తగరతి, స్థానిక జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివారు. ఈ సందర్బంగా మెడిసిన్ విద్యార్థి ఎం.కలీల్ తల్లి నాయుమున్నీసా ఎస్‌జీటీ టీచర్‌గా ఎర్రగుడి ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తారు. కలీల్ తల్లి మాట్లాడుతూ తాను ఒక ప్రభుత్వ ఉపాధ్యాయురాలినని తన కుమారుడు కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి సీటు సాధించాడని ప్రైవేట్ పాఠశాలలకు తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలలు కూడా ఉన్నాయని తన కొడుకు నిరూపించడం తనకు గర్వంగా, సంతోషంగా ఉందని తెలిపారు.

# రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే బుడ్డా



**వెలుగోడు, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వెలుగోడు గ్రామంలోని ద్వారాకా నగర్‌లో టిడిపి నాయకులు అధికారులతో కలిసి సామాజిక పెన్షన్లను పంపిణి చేశారు. అంతకు ముందు ద్వారాక నగర్‌కు విచ్చేసిన బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి టిడిపి నాయకులు బోకేలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ 100 రోజుల్లో ఉమ్మడి మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా వృద్దాప్య వితంతు పెన్షన్లు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు పెంపు, మెగా డిఎస్సీ, గ్రామీణ అభివృద్ధి పంచాయితీ నిధులు, అన్నక్యాంటీన్‌ల ద్వారా పేదలకు రూ.5లకే భోజనం, ల్యాండ్ టైటిలింగ్‌యాక్టు రద్దుచేసినట్లు ఆయన తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర పాలన గాలికి వదిలేసి అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నం చేసి రాష్ట్ర సంపద సర్వనాశనం చేసి ఏ శాఖలోను ఒక్కరూపాయ మిగులు లేకుండా దోచేసి సంక్షోభంలోకి నెట్టెశారని నాయకులు అన్నారు. సంక్షోభసమయంలో రాష్ట్ర ప్రజలు నమ్మకంతో ఎన్డియే కూటమిని గెలిపించారని ఆ ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్న ఏకైన ప్రభుత్వం ఎన్డియే కూటమి అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పెన్షన్లు మంజూరు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ టిడిపి రాష్ట్ర అవార్డు గ్రహీత, అమీర్ అంజా, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, డా.జాకీర్ ఉశేన్, శంకర్‌రెడ్డి, కలీలుల్లా ఖాన్, సూర్యనారాయణ, పాల శంకర్‌రెడ్డి, ఉశేన్, చంద్ర, ఇంతియాజ్, వాసం పుల్లయ్య, తహశీల్దార్ శ్రీనివాసులు, ఇఓ హరిలీలా, సచివాలయ సిబ్బంది, రెవిన్యూసిబ్బంది, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.5లక్షల చెక్కును అందించిన ఎన్ఆర్‌కెఆర్



**పెద్దకడుబూరు, అక్టోబరు 1, ప్రభాతవార్త**

విజయవాడ వరద బాధితుల కోసం టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో వివిధ గ్రామాల టిడిపి నాయకులు,ప్రముఖుల ద్వారా సేకరించిన రూ.5,03,500లు విరాళం మొత్తాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అందచేశారు. మంగళవారం పత్తికొండ నియోజకవర్గంలోని పచ్చకాయలమాడ గ్రామంలో పించన్ల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి గత 20రోజులుగా మండలంలో సేకరించిన రూ.5లక్షల విరాళం మొత్తాన్ని విజయవాడ వరద బాధితుల కోసం చెక్కును సిఎం చంద్రబాబుకు అందించడం జరిగిందని రమాకాంత్‌రెడ్డి విలేకర్లకు తెలిపారు. ఇంత పెద్దఎత్తున విరాళం ఇచ్చిన ప్రతిఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి,మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి,మాజీ ఎంపిపి శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

## సాదాపురంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**ఆదోని, అక్టోబరు 1, ప్రభాతవార్త**



టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు మండల పరిధిలోని సాదాపురం గ్రామంలో మంగళవారం ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసినట్లు తెదేపా సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు తెలిపారు. గ్రామంలో లబ్దిదారుల ఇంటింటికి తిరిగి ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ అందచేశారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తున్నారన్నారు. పెన్షన్లు రూ.4వేలకు పెంచిన ఘనత సిఎం చంద్రబాబుదేనన్నారు. అలాగే దివ్యాంగులకు రూ.6వేలు పెంచడం జరిగిందన్నారు. గ్రామస్తులు కొంతమంది రోడ్లు,కొత్తపెన్షన్లు,రేషన్‌కార్డులు తదితర సమస్యల గురించి ఉమాపతినాయుడు దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలోని అన్ని సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రంగస్వామి,శేఖర్,రామస్వామి,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మిద్దె వెంకటేశ్వర్లు



**తుగ్గలి, అక్టోబరు 1, ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గంలో పుచ్చకాయలమాడ గ్రామానికి ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశీస్సులతో నడుం కట్టిన స్వర్ణాంధ్ర సృష్టికర్త రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మండల పరిధిలోని జొన్నగిరి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు మిద్దె వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకేని అందచేసి ఘనస్వాగతం పలికారు.

## వృద్ధాప్యఫించన్ పంపిణీ చేసిన మాజీ జెడ్పీటిసి

**పగిడ్యాల, అక్టోబరు 1, ప్రభాతవార్త**



పగిడ్యాల మండలం బీరవోలులో మంగళవారం ఎన్‌టిఆర్ బరోసా ఫించన్‌ను నందికొట్కూరు నియోజవర్గం టిడిపి మాజీ ఇన్‌చార్జ్ మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన్న పంపిణీ చేశారు. ఈ సందర్బంగా బిచ్చన్న మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాటప్రకారం సీఎం చంద్రబాబు నాయుడు వృద్దులకు, వితంతువులకు వికలాంగులకు ఫించన్ పెంచి నెల 1వతేదీన ఫించన్ దారుల ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రాధాన్యతను బట్టి పథకాలను అమలు చేస్తారనీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు కృషిచేస్తారనీ మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన్న అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కర్ణం జయరాఘవ నాయుడు, బోగేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కుమ్మరి గోవిందు, అడ్డాకుల వెంకటేశ్వర్లు, గుంపుల చిన్న వెంకటేశ్వర్లు, కర్ణం శ్రీనివాసులు, రమణారెడ్డి, టిడిపి కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమరశీల పోరాటాలకు కెవిపిఎస్ సంసిద్ధం

**మాధవరం(మంత్రాలయం), అక్టోబర్ 1, ప్రభాతవార్త:** సమరశీల పోరాటాలకు కెవిపిఎస్ ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటుందని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్‌బాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో కెవిపిఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గ్రామంలో కెవిపిఎస్ జెండాను కెవిపిఎస్ మండల అధ్యక్షులు జయరాజుతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 1993వ సం.లోకెవిపిఎస్ ను స్థాపించడం జరుగిందన్నారు. దళితులు,బడుగు,బలహీన వర్గాల సమస్యల పరిష్కారమే ముఖ్యధ్యేయంగా కెవిపిఎస్‌ను స్థాపించడం జరిగిందన్నారు.ఎస్‌సి,ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు ప్రత్యేకంగా కేటాయించడం,డప్పు కళాకారులకు పింఛన్‌లు సాధించడం కేవలం కెవిపిఎస్ ద్వారా మాత్రమే సాధ్యమయ్యిందన్నారు.భవిష్యత్‌లో కూడా దళితులు,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కెవిపిఎస్ ఎల్లప్పుడూ పోరాటాలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు సురేష్.మారెప్ప,ఎలిషా, హనుమంతు,తలమారి తిక్కన్న,చిన్న ఆంజనేయులు, రామచంద్ర,దేవ,దేవపుత్ర తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్రరెడ్డి చేతులమీదుగా పింఛన్‌లు పంపిణీ

**కల్లుదేవకుంట(మంత్రాలయం), అక్టోబర్ 1, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో మంత్రాలయం నియోజకవర్గ ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి చేతులమీదుగా మంగళవారం పింఛన్‌లు పంపిణీ చేశారు.ఇంటింటికీ వెళ్లి పింఛన్ నగదును అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అధికారంచేపట్టిన వెంటనే అవ్వాతాతలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీమేరకు రూ.4000 పింఛన్ నగదును పంపిణీ చేశామన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి,సంక్షేమంలో ముందుకు నడిపించే సత్తా,సామర్థ్యం చంద్రబాబుకు మాత్రమే ఉందన్నారు.దీపావళి నుండి ప్రజలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాకేష్‌రెడ్డి, రాఘన్న, మల్లయ్య, భీమయ్య, గౌడ్,మహేష్,లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## 25శాతం ప్రభుత్వ రాయితీతో పప్పుశనగ పంపిణీ

**మద్దికెర, అక్టోబరు 1, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మద్దికెరలో ప్రభుత్వ రాయితీ 25శాతంతో పప్పు శనగ పంపిణీ జరుగుతుందని ఏఓ రవి మంగళవారం తెలిపారు. 3890క్వింటాళ్ల పప్పుశనగ జెహెచ్ రకం ప్రభుత్వం కేటాయించడం జరిగిందని క్వింటం రూ.9400లు కాగా దీనిపై 25శాతం రాయితీ పోను రూ.7050లు రైతులు చెల్లించి తీసుకోవాలన్నారు. పప్పుశనగ కావాల్సిన రైతులు స్థానిక రైతుభరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

## రైతులు సమగ్ర సస్యరక్షణ పద్దతులు పాటిస్తే వరిలో అధికదిగుబడులు సాధించవచ్చు

**పగిడ్యాల, అక్టోబరు 1,ప్రభాతవార్త :** రైతులు సమగ్ర సస్యరక్షణ పద్దతులు పాటిస్తే వరిలో అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి జ్యోతి కుమార్ అన్నారు. పగిడ్యాల మండలం ప్రాతకోట, గణపురం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏఓ జ్యోతి కుమార్ మాట్లాడుతూ నారుమడిలో కచ్చితంగా సస్యరక్షణ పాటించాలన్నారు. వేసవిలో లోతు దుక్కులు చేయాలనీ, నారు నాటేటప్పుడు నారు కొనలను త్రుంచి నాటాలన్నారు. ప్రతి 2మీటర్లకు నాటుకు 20సెంటీమీటర్లు వెడల్పు గల కరాలి బాటలు తీయాలన్నారు. వరిలో అగ్గితెగులు పాముపాడ తెగులు ప్రధానంగా ఆశించే సమయం కావున నివారణ చర్యలు చేపట్టాలనీ రైతులకు సూచించారు.

**అగ్గితెగులు లక్షణాలు :** ఆకులమీద వెన్ను మెడ బాగాల మీద ఆకులపై దారకండే ఆకారంలో మచ్చలు కనిపిస్తాయనీ గోదుమ రంగు మచ్చలు ఏర్పడుతాయన్నారు.మచ్చల మధ్యలో బూడిద రంగువుంటుందనీ, కనుపుల వద్ద నల్లగా మారి మొక్క విరితి పడుతుందన్నారు. నివారణ చర్యలు : శిలింద్రమందులను పిచికారి చేయాలనీ తెగుళ్ల కనిపించేన వెంటనే ఒక దఫా 15రోజుల అనంతరం ట్రిసిక్‌కొజోలి 0.6 లీటర్ ఫిచికారి చేయాలన్నారు. పాముపాడ తెగులు : వరిపైపుమీద పీకలు చేసి దుబ్బుచేసే సమయంలో ఎక్కువా కనిపిస్తుందనీ కాండపై కాడల మీద పాముపొడ ఆకావంలో మచ్చలు ఏర్పడి క్రమేసి ఒకదానితో ఒకటి కలిసి మొత్తం ఆకులు మొక్కఎండిపోతుందన్నారు. నివారణ చర్యలుచేపట్టాలనీ మండల వ్యవసాయ అధికారి జ్యోతికుమార్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది పశుసంవర్ధక శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## కాటేపోగు రాజకుమార్ కు డాక్టరేట్



**జూపాడుబంగ్లా, అక్టోబర్ 01, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తరిగోపుల గ్రామానికి చెందిన కాటేపోగు రాజ్‌కుమార్ కు డాక్టరేట్ దక్కింది. శ్రీవెంకటేశ్వర యూనివర్శిటీలో ఇంజనీరింగ్ వవిభాగంలో ఈసిఈ విభాగపు పరిశోధక విద్యార్థి కాటేపోగు రాజ్‌కుమార్ ప్రొఫెసర్ ఉమామహేశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో డిజైన్ అండ్ మోడలింగ్ ఫర్ హైస్పీడ్ వీ ఎల్ ఎస్ ఐ సర్క్యూట్ యూజింగ్ త్రు సిలికాన్ వయాస్ అనే అంశంపై పరిశోధన పత్రాలు ఆయనకు సమర్పించారు. తండ్రి కాటేపోగు వేంకటేశ్వర్లు ఒక సాధారణ రైతు కూలి, తల్లి కాటేపోగు ఏలిశమ్మ ఆశ వర్కర్ కష్టపడి తమ కుమారుడుని ఎం.టెక్. పిహెచ్‌డి చదివించారు. తమ కుమారుడుకి డాక్టరేట్ రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. చిన్న వయస్సులోనే డాక్టరేట్ సాధించిన ఆయనను భంధువులు, గ్రామస్తులు అభినంధించారు.

## రైతులు తమ పంటలపై జాగ్రత్తలు పాటించాలి

**-మండల వ్యవసాయాధికారి గణేష్**

**సూగూరు(మంత్రాలయం), అక్టోబర్ 1, ప్రభాతవార్త:** మండలంలోని రైతులు తాము సాగుచేసిన వివిధరకాల పంటలపై జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయాధికారి జీరా గణేష్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని సూగూరు,బూదూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.రైతులు సాగుచేసిన పత్తి,మిరప,సజ్జ,కొర్ర,జొన్న వివిధ రకాల పంటలను పరిశీలించారు.పంటలను ఆశించే వివిధ రకాల తెగుళ్ళను ఎలా నివారించాలో రైతులకు తెలియజేశారు.వ్యవసాయాధికారులు తెలియజేసే సలహాలు,సూచనలు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భాస్కర్‌రెడ్డి,ఉద్యానశాఖ అధికారిణి అపర్ణ,పశువైద్యాధికారి అశోక్,విఏఏలు వంశీ,సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## నందీశ్వర స్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్01, ప్రభాతవార్త**

లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయేదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు,వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్దజలంతో అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## దసరా శరన్నవ రాత్రోత్సవాలకు ముస్తాబౌవుతున్న అమ్మవార్ల ఆలయాలు

**కోడుమూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాలల్లో వెలసిన అమ్మవార్ల దేవాలయాలల్లో దసరా శరన్నవ రాత్రుల ఉత్సవాలకు ముస్తాబౌవుతున్నాయి. పట్టణంలో హంద్రీ నదీతీర ఒడ్డున వెలసిన శ్రీ వల్లెలాంబ దేవి ఆలయంలో జరిగే దసరా ఉత్సవాలకు ఆలయ కమిటీ నిర్వాహకులు సర్వం సిద్ధం చేస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయాన్ని సర్వాంగ సుందర ంగా తీర్చిదిద్దారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా భక్తుల సహాయసహకారాలతో ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 3వ తేది నుంచి 12వ తేది వరకు నవరాత్రుల ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ఆలయ కమిటి నిర్వాహకులు బి.రఘునాథ్‌రెడ్డి,బి.రమేష్‌నాయుడులు తెలిపారు. 3వ తేదిన శ్రీ వెండికవచ వల్లెలాంబ దేవి అలంకారంతో ఉత్సవ కార్యక్రమాలు ప్రారంభం అవుతున్నాయి. 9వ రోజుల పాటు సాగే ఉత్సవాలకు వచ్చే భక్తులకు కమిటి నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల అమ్మవార్లను వివిధ రూపాలల్లో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించనున్నారు. అదే విధంగా పట్టణంలో పలుచోట్ల వెలసిన శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి ఆలయం సన్నిధిలో,కాలమ్మ సన్నిధిలో,తుల్జాభవాని,శ్రీరాముల దేవాలయంలో వెలిసిన అమ్మవార్ల సన్నిధానంలో,గోరంట్ల గ్రామంలో వెలసిన శ్రీదేవి,భూదేవి అమ్మవార్ల సన్నిధిల్లో కూడా దేవి శరన్నవ రాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు.

## వర్కూరులో పొలం పిలుస్తోంది



**కోడుమూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం వర్కూరు గ్రామంలో మంగళవారం వ్యవసాయ అధికారి రవిప్రకాష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతులు సాగు చేసిన పత్తి,కంది,ఆముదం పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. అనంతరం వ్యవసాయ అధికారులు రైతులతో పంటల సాగుపై పలు సశ్యరక్షణ చర్యలపై వివరించారు. పంట పొలాలకు అతిగా క్రిమీ సంహారక మందులు వినియోగించరాదన్నారు. చీడ పురుగుల నివారణకు ప్రత్యామ్నమార్గాలను ఉపయోగించుకోవాలన్నారు. పొలంలో రైతులంతా లింగాకర్షణ బుట్టల వాడకాలను వినియోగించుకోవాలని సూచించారు. రబీ సీజన్‌లో సాగు చేసుకునే రైతులకు సబ్సిడీపై శనగ విత్తనాలను అందజేస్తున్నామన్నారు. కంది,పత్తి పంటలల్లో తగు జాగ్రత్తలు తీసుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది అనూష,ప్రకాష్,రైతులు రాముడు,నాగరాజు,చంద్రారెడ్డి,రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక భద్రత పెన్షన్ల పంపిణి



**పాములపాడు, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కృష్ణారావు పేట, పాములపాడు గ్రామాల్లో ఎంపీడిఓ గోపికృష్ణ, ఈఓఆర్డీ గంగాధర్ పెన్షన్లను పంపిణి చేశారు. మంగళవారం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి పెన్షన్లను లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎంపీడిఓ గోపికృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతినెల 1వ తేదిన పెన్షన్ పొందుతున్న లబ్దిదారులకు సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులతో పెన్షన్లను పంపిణి చేయడం జరుగుతుందని వివరించారు. మండలంలోని 14 గ్రామ పంచాయితీల్లో పెన్షన్ల పంపిణి చేపట్టినట్లు వివరించారు. పెన్షన్ అందని లబ్దిదారులు మరసటిరోజు అయా సచివాలయాల్లో పొందాలని సూచించారు.

## మినరల్ వాటర్ ప్లాంట్‌కు తాళం మీద తాళం వేసిన అధికారులు

**కొలిమిగుండ్ల, అక్టోబర్1, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని దస్తగిరిస్వామి దగ్గర ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంగళవారం నిర్వాహకులు రామచంద్రుడు ఉదయం 10గంటలకు ప్రతి రోజు మాదిరిగా తాళంవేసి ఇంటికి వెళ్లిపోయాడు. కొలిమిగుండ్ల మండల అధికారి ఈవోఆర్డీ శ్రీహరి మధ్యాహ్నం వాటర్ ప్లాంట్ దగ్గరకు వచ్చి తాళం మీద తాళం వేసి వెళ్లిపోయారు. ఈ విషయం పై ఈవోఆర్డీని వివరణ అడగ్గా ఇంత వరకు వాటర్ ప్లాంట్ పంచాయతీలో విలీనం చేయలేదని ఈ రోజు పంచాయతీకి విలీనం చేసినందున తాళం వేసినట్లు ఈవోఆర్డీ తెలిపారు. అలాగే పంచాయతీ తీర్మానం చేసి వాటర్ ప్లాంట్‌ను తీర్మానం ప్రకారం నిర్ణయం తీసుకుంటామని ఈవోఆర్డీ తెలిపారు.

## నేడు మాంసపు విక్రయాలు బంద్

**కర్నూలు మున్సిపల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** గాంధీజయంతి పురస్కరించుకొని బుధవారం నగరంలో మాంసపు విక్రయాలు చేయరాదని నగరపాలక ఆరోగ్యధికారి డా.విశ్వేశ్వర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. కబేళాలు, మాంసపు దుకాణాలు బుధవారం తప్పనిసరిగా మూసివేయాలని, హోటల్స్, రెస్టారెంట్‌లలో మాంసం అమ్మరాదని పేర్కొన్నారు. ఏవరైనా దీనిని అతిక్రమించి విక్రయాలు చేస్తే వారిపై భారీ జరిమానాతో పాటు వారి వ్యాపార లైసెన్స్ రద్దుచేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆరోగ్యధికారి హెచ్చరించారు.

## సిఎం చంద్రబాబుతో మద్దికెర నాయకులు



**మద్దికెర, అక్టోబరు 1, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరకు చెందిన కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి గూడూరు ధనుంజయుడు మంగళవారం సిఎం చంద్రబాబునాయుడుని పత్తికొండ మండలం పుచ్చకాయలమాడలో మర్యాద పూర్వకంగా కలిశారు. పత్తికొండ నుంచి మద్దికెర వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని సిఎంను కోరినట్లు తెలిపారు. ఇందుకు సిఎం సానుకూలంగా స్పందించారన్నారు. మద్దికెర నుండి పుచ్చకాయలమాడకు అనేకమంది తెదేపా నాయకులు తరలివెళ్లినట్లు తెలిపారు.

## టీటీడీ దేవస్థానంలో కల్తీ నెయ్యిపై ధ్వజమెత్తిన విశ్వహిందూ పరిషత్

**- అన్యమతస్థ ఉద్యోగులను తొలగించి దేవాలయాల పవిత్రను కాపాడాలని డిమాండ్**

**కౌతాళం, అక్టోబర్01, ప్రభాతవార్త;** టీటీడీ దేవస్థానంలో కల్తీ నెయ్యిపై విశ్వహిందూ పరిషత్ నాయకులు ధ్వజమెత్తారు. ఈ మేరకు మంగళవారం ఆదోనిలో శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు నిరసన ర్యాలీ చేపట్టారు. హిందువుల ఆరాధ్య దైవం కలియుగ వెంకటేశ్వరస్వామి ఆలయంలో కల్తీ విషయంపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ చేయించాలన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. అన్యమతస్థుల ఉద్యోగులను తొలగించాలని దశాబ్దాల క్రితం చేసిన చట్టాలను ప్రతి ప్రభుత్వం తుంగలో తొక్కిందని విశ్వహిందూ పరిషత్ హిందూ సంఘాల పలుమార్లు ఉద్యమాల రూపంలో తెలియజేసిన ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. అన్యమతస్థుల ఉద్యోగులను గుర్తించి తొలగించి, దేవాలయాల భద్రతను కాపాడాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌతాళం భజరంగదళ్ మండలాధ్యక్షుడు నరేష్‌కుమార్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు నారాయణ, అనిల్‌కుమార్, హిందూ బంధువులు పాల్గొన్నారు.

## అధికారుల చొరవతో తెరుచుకున్న వైన్‌షాప్‌లు



**కొలిమిగుండ్ల, అక్టోబర్1, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని వైన్‌షాప్‌లు మంగళవారం నిర్వాహకులు తెరవలేదు. వివరాల్లోకి వెళితే పాత మద్యం పాలసీ సెప్టెంబర్ 30వ తేదితో ముగియడంతో కొత్త మద్యం పాలసీ రావడంచేత షాప్‌ల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్ సిబ్బంది తెరవమని భీష్మించి కూర్చుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎక్సైజ్ సీఐలు నరసింహులు, గౌస్‌బాషా మరియు సిబ్బంది ఔట్స్ సోర్సింగ్ సిబ్బందికి నచ్చజెప్పి ఎట్టకేలకు వైన్‌షాప్‌లను తెరిపించారు. గత ఐదు సంవత్సరాల నుంచి మేం వైన్‌షాప్‌లో ఔట్స్ సోర్సింగ్ ప్రతిపాదికన పనిచేస్తున్నామని మమ్మల్ని ఉన్నఫలంగా ఇప్పుడు విధుల నుంచి తప్పిస్తే ఎలా మేం ఎలా బ్రతకాలని ప్రభుత్వం మాకు ప్రత్యామ్నం చూపించాలని ఎక్సైజ్ అధికారులను కోరారు. ఈ మేరకు ఎక్సైజ్ అధికారులు స్పందిస్తూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఔట్స్‌సోర్సింగ్ సిబ్బంది నాగరాజు, రామకుళాయి, నాయక్ పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ కోసం పనులు మానుకోని నిలబడాల్సిందే

**- ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి**

**- మధ్య దళారులకు అమ్ముకుంటున్న వంట గ్యాస్ సిలిండర్లు**



**హోళగుంద, అక్టోబర్1, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హోళగుందలో సిలిండర్ బండి ఎప్పుడు వస్తుందో ఎప్పుడు రాదో తెలియక పడిగాపులు కాయల్సిన దుస్థితి ఏర్పడిందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ మల్లికార్జున భారత్ గ్యాస్ ఏజెన్సీ ఆదోని వారు ప్రతి మంగళవారం గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నారని ఈ మధ్యకాలంలో గ్యాస్ దళారులు ఎక్కువై మధ్యలోనే అధిక రేట్లకు అమ్ముకుని వెళ్లిపోతున్నారని ఎండనకా, వాననాకా వేచి చూస్తున్న ఫలితంలేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాత పోలీస్‌స్టేషన్ వెనుక ఉన్న స్థలంలో ప్రతి మంగళవారం వినియోగదారులను క్యూలో పెట్టి కళ్ల కాయలు కాసేలా ఎదురుచూస్తున్న భారత్ గ్యాస్ ఏజెన్సీ వారు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. గ్యాస్ లోడ్ వచ్చిన వెంటనే సిబ్బందితో వినియోగదారులు వాగ్వివాదానికి దిగారు. తమ పనులు మానుకుని ఉంటే మీరు మధ్యదళారులకు అమ్ముకుంటున్నారని గ్యాస్ ఏజెన్సీ వారిని నిలదీశారు. దసరా పండుగ సమీపిస్తుండడంతో గ్యాస్ సిలిండర్ సరైన సమయానికి సరఫరా చేయకపోతే ఇబ్బందులు ఎదుర్కొంటామని వినియోగదారులు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించిన తగిన చర్యలు తీసుకోవాలని సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**నందికొట్కూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** ఈ నెల 25 నుండి 28వ తేదీ వరకు కర్నూలు స్టేడియంలో అండర్ -19 జరిగిన వివిధ క్రీడాంశాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ షేక్ షావలి తెలిపారు. అండర్ స్కూల్ గేమ్స్‌లో రగ్బీ క్రీడలో తబసుమ్, చరణ్ ఖో-ఖో, కబడ్డీలో సుధీర్, త్రోబాల్ నందు షాలోమ్‌రాజు, త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వన్నూరువలి, ఫిజికల్ డైరెక్టర్ రియాజ్‌వుద్దీన్, ప్రసాద్, సునీల్, ఓబులపతి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యాహ్న భోజన కార్మికులపై రాజకీయాలు చేస్తే..ఊరుకోం..!

**:- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి**

**ఆలూరు, అక్టోబరు 1, ప్రభాతవార్త**

మద్యాహ్న భోజనం చేస్తున్న కార్మికులపై రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామి అన్నారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆలూరు ఎంఈఓ చిరంజీవిరెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యాహ్న భోజన కార్మికులు పాఠశాలలో వంటలు బాగా చేస్తున్నా అధికార పార్టీ నాయకులు మా ప్రభుత్వం వచ్చింది మావాళ్లే ఉండాలి అనేటువంటి నిరంకుశధోరణితో పాఠశాలల్లో చైర్మన్లు కక్షపూరితంగా ఆలూరులోని పలు పాఠశాలల్లో మద్యాహ్న బోజన కార్మికులను తొలగించడానికి పూనుకోవడం సరైంది కాదని వారు హెచ్చరించారు. విద్యార్థుల తల్లిదండ్రుల మద్య గొడవలు సృష్టించడం తగదన్నారు. కార్మికుల జోలికొస్తే చూస్తూ ఊరుకోమని దేనికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు షాకీర్,కృష్ణ, ఐద్వా మండల అధ్యక్షులు షేకన్ బీ,మండల డివైఎఫ్ఐ సహాయ కార్యదర్శి మైనా తదితరులు పాల్గొన్నారు.



